# విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో పోటీపడాలి







**– డాక్టర్ సుబ్బారావు**

**బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం మే 26**

నేటి విద్యార్థులు అంతా కృత్రిమ మేధస్సు తో పోటీపడి జీవితంలో రాణించాలని గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు వెల్లడించారు. బుచ్చిరెడ్డిపాలెం మండల అపుస్మా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మంగళవారం ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ స్థానిక షాదీ మంజల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మార్కులు విద్యార్థుల జీవితాలను దిశా దశ నిర్దేశం చేయలేవన్నారు. మార్కులతో పాటు లైఫ్ స్కిల్స్, విద్యార్థుల మూర్తిమత్వం మాత్రమే వారిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాలన్నారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదవడంతో పాటు ఏదో ఒక స్కిల్ ను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను కోరారు. రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులను సంస్కారవంతులుగా అలాగే విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న అపుస్మ విద్యాసంస్థలను ఆయన కొనియాడారు. స్థానిక మండల విద్యాధికారి ఎం దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల లో పోటీ తత్వంతో పాటు సాటి విద్యార్థుల పట్ల కరుణ, దయ కలిగి ఉండాలన్నారు. అలాగే తల్లిదండ్రులను ప్రేమించడం, గౌరవించడం లాంటి విషయాలను అలవర్చుకోవాలని సూచించారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను మమెంటోలు, షీల్డు, శాలువాలతో సత్కరించారుఈ కార్యక్రమంలో అపుస్మ జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, మండల అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు రామసుబ్బారెడ్డి, మున్నా, రవి శ్రీనివాస్, మల్లేశ్వర రెడ్డి, మంజూర్ అహ్మద్, కృష్ణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# తోటపల్లి గూడూరులో బడిపిలుస్తోంది





**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 26**

బడి పిలుస్తుందికార్యక్రమంలో భాగంగా మంగళవారం తోటపల్లి గూడూరు మెయిన్, తోటపల్లి గూడూరు ఎఔ మరియు గమళ్లపాలెం నందు మండల విద్యా శాఖాధికారి వేణుగోపాల రెడ్డి ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలలకు వెళుతున్న నలుగురు పిల్లల తల్లిదండ్రులను సంప్రదించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు ఒప్పించి అంగీకార పత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీజూ వేణుగోపాల రెడ్డి మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# అన్నా క్యాంటీన్ రికార్డులను తనిఖీ చేసిన డి ఎల్ డి ఓ రవికుమార్







**పూతలపట్టు స్వర్ణ సాగరం మే 26**

పూతలపట్టు మండలం నందుగల అన్నా క్యాంటీన్ ను మంగళవారంఅకస్మాత్తుగా డిఎల్డిఓ రవికుమార్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా అక్కడ పనిచేసే వారితో మాట్లాడుతూ క్యాంటీన్ నందు నాణ్యమైన భోజనం ప్రజలకు అందివాలన్నారు అదేవిధంగా రికార్డులను పరిశీలించారు అన్న క్యాంటీన్ నందు టిఫిన్ ఎలా ఉందని తిని చూసి పరిశీలించారు అదేవిధంగా ఎంపీడీవో నాగరాజు మరియు డిప్యూటీ ఎంపిటీవో శ్రీనివాసులతో మాట్లాడుతూ మండలంలో పారిశుద్ధ్యం గురించి మరియు ఇంటి పన్నులు గురించి అడిగి తెలుసుకొని తగిన సూచనలు జారీ చేయడమైనది ఈ కార్యక్రమంలోఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యను కాపాడుదాం -- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పిద్దాం

## ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు పిలుపు

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్లి**

విద్య అనే పవిత్ర హక్కును కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై భరించలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని విమర్శించారు.పిల్లల భవిష్యత్తు పేరుతో తల్లిదండ్రులను అప్పుల బారిన పడేలా చేసి, వడ్డీల ఒత్తిడితో అనేక కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు గ్రామాలకు వెలుగునిచ్చిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు నేడు విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచారం పేరుతో ప్రజలను మభ్యపెట్టడమేనని ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్షిప్‌లు వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వ విద్యపై నమ్మకం తగ్గేలా కొందరు



ఉద్దేశపూర్వకంగా పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు అవమానాలు ఎదుర్కొన్న ఘటనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అప్పుల భారంతో కుటుంబాలు చీలిపోయిన సందర్భాలు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తీవ్ర మనస్తాపానికి గురైన సంఘటనలు సమాజం చూసిందని గుర్తుచేశారు. విద్య అనేది పిల్లల భవిష్యత్తును నిర్మించాల్సిందే గానీ, కుటుంబాలను అప్పుల పాలుచేసే వ్యాపారంగా మారకూడదన్నారు.అందుకే ప్రభుత్వం వెంటనే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై నియంత్రణ తీసుకురావాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, “మన పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ విద్యే బలమైన పునాది” అనే నమ్మకాన్ని ప్రతి తల్లిదండ్రిలో కలిగించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వేలాది మంది నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వ విద్యకు నాణ్యత లేదని చెప్పడం పూర్తిగా తప్పని అన్నారు. సమానత్వం, సామాజిక బాధ్యత, మానవత్వం నేర్పేది ప్రభుత్వ విద్యేనని స్పష్టం చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి, లక్షల రూపాయల ఫీజులు కట్టి అప్పుల బారిన పడే బదులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తును భద్రపరచాలని కోరారు.“ప్రభుత్వ విద్యను కాపాడటం అంటే పేదల భవిష్యత్తును కాపాడటమే. ప్రభుత్వ పాఠశాల బలపడితేనే సమాజం బలపడుతుంది. ప్రభుత్వ విద్యను పరిరక్షిద్దాం -- ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం” అని కోగిలి మునిచందు పిలుపునిచ్చారు.

# పరీక్ష చేద్దాం -- మత్తును వదిలిద్దాం

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

చల్లపాలెంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు, శాంపిల్ టెస్ట్‌లుశ్రీకాళహస్తి రూరల్ మండలంలోని చల్లపాలెం బీసీ కాలనీలో తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు మంగళవారం సాయంత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితుల వద్ద నుండి శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా యువతను నేరాల వైపు నెట్టేస్తుందని అధికారులు హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు, ముఖ్యంగా యువత సహకరించాలని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రూరల్ సీఐ ఇబ్రహీం, ఎస్సై వెంకటేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# రచయితల పాలిటి వరం మనసు ఫౌండేషన్.

## జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జయప్రకాష్



**వరికుంటపాడుస్వర్ణ సాగరం మే 26 –**

రచయితల కు మనసు ఫౌండేషన్ ఒక వరం అని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్. ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ అన్నారు. వరికుంటపాడు మండలం లోని కనియంపాడు లో మనసు ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మనసు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవను గూర్చి ప్రశంసించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ కవులు,రచయితలు , తాము రాసిన పుస్తకాలు కాలగర్భంలో కలిసిపోతాయని ఆందోళన చెందుతున్న తరుణంలో మనసు ఫౌండేషన్ ఎన్నో ప్రయాసలను లెక్కచేయకుండా వేలాది పుస్తకాలను డిజిటల్ చేసి శాశ్వతంగా వాటిని సమాజంలో ఉండేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. పుస్తకాలు డిజిటలైజేషన్ చేయటంతో పాటు స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి కల్పిస్తున్న వ్యవస్థాపకులను అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక నిర్వాహకులు రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఇంకా కొందరు దాతలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షురాలు అరుణా సందడి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయాయం శరీరానికి మాత్రమే కాదు మనసుకు కూడా అవసరం



**పూతలపట్టు స్వర్ణ సాగరం మే 26**

వ్యాయాయం అనేది శరీరానికి మాత్రమే కాదు మనసుకు కూడా అవసరం అని మండల సూపర్వైజర్ భారతి అన్నారు మంగళవారం మండలంలోని వే నూతనపల్లి .బంధార్లపల్లి. అంగన్వాడి కేంద్రాలలో ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ జి .నిర్మల పర్యవేక్షణలో కిశోరి వికాసం 8వ సెక్షన్ జరిగినది ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి యుక్త వయస్సు బాలికలకు వివరించి చెప్పడమైనది వ్యాయామం అనేది శరీరానికి మాత్రమే కాదు మనసు కూడా అవసరం అని అన్నారు అదేవిధంగా ఆటలు ఆత్మవిశ్వాసాన్ని మరియు స్నేహాలను పెంచడానికి సహాయపడతాయి అమ్మాయిలు అబ్బాయిలు అని తేడా లేకుండా ప్రతి బిడ్డకు ఆడుకునే హక్కు ఉంటుంది రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా ఆటల ద్వారా శారీరిక శ్రమ చేస్తే ఆరోగ్యం బాగుంటుంది జీవితమే మారిపోతుంది అని యుక్త వయసు బాలికలకు తెలియజేయడమైనది కార్యక్రమంలో రమాదేవి శారద అంగన్వాడి కార్యకర్తలు దీప శోభ అంగన్వాడి హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

# వ్యర్థాల నిర్వహణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**– డీపీఓ డి. వసుమతి**



**మనుబోలు, స్వర్ణ సాగరం :**

రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్యం,వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టం చేసే దిశగా జిల్లా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు అని డీపీఓ డి. వసుమతి అన్నారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పంచాయతీ సెక్రెటరీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడమే లక్ష్యంగా, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రోజూ డోర్-టు-డోర్ వ్యర్థాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. సేకరించిన వ్యర్థాలను షెడ్లకు తరలించి, అక్కడ పద్ధతి ప్రకారం వేరు చేస్తున్నారు (సెగ్రిగేషన్). సాలిడ్ వేస్ట్ షెడ్ల ద్వారా సేకరించిన వ్యర్థాల నుంచి వర్మీ కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) తయారు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా తయారైన ఎరువును స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘స్వచ్ఛ పదం’ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామాల్లో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ముఖ్యంగా, ఊరి చివర మొదట్లో పేరుకుపోయే వ్యర్థాలను తొలగించడంపై దృష్టి సారిస్తున్నారు.పారిశుధ్యం, షెడ్ల నిర్వహణ, వ్యర్థాల సేకరణ వంటి పనులను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వారానికి ఒకసారి గ్రామాల్లో పర్యటించి, పారిశుధ్య పరిస్థితులను క్షుణ్ణంగా సమీక్షిస్తున్నారు.రైతులకు రసాయనిక ఎరువులతో పాటు, సేంద్రియ ఎరువులను కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయానికి మరింత చేయూతనివ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కె. జలజాక్షి, డిప్యూటీఎంపీడీఓ జి.శ్రీనివాసరావు, సచివాలయ డిప్యూటీ కె. గరుడయ్య ,పంచాయతీ సెక్రెటరీలు ఎన్. శ్రీహరి, జి. హరిప్రసాద్, ఎ. సుమలత, బి. జయంతి తదితరులు పాల్గొన్నారు.

# "ఓటర్ల జాబితా పై" "నిఘా" అత్యవసరం



ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులో మాజీ మంత్రి కాకాణి






కావలి స్వర్ణ సాగరం మే 26

ఓటర్ల జాబితా పై కార్యకర్తలు ప్రత్యేక నిఘా పెట్టి పర్యవేక్షించాలని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారుమంగళవారం కావలి లోఆర్ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించినఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దశ దిశ నిర్దేశించారు.కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లా డుతూ బూత్ లెవెల్ ఏజెంట్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం అనర్హులను తొలగించడం ఎస్ ఐ ఆర్ యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారువలస వెళ్లిన వారి ఓట్లు డూప్లికేట్ ఓట్లు ఉంటే వాటిని గుర్తించి తొలగించడం వంటివి జరుగుతాయి కాబట్టి బూత్ లెవెల్ ఏజెంట్స్తగిన జాగ్రత్తలు పాటించాలన్నారురాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్సిపిపార్టీకి నాయకు లకు కార్యకర్తలకు అవసరమన్నారు మాజీ మంత్రికి మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారువైయస్ రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పుట్టా శివశంకర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ మహేష్ స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కడప ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రాఘవ కుమార్ నాయుడుపేట అకస్మాత్తు తనిఖీ.





స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్‌ను కడప ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రాఘవ కుమార్ మంగళవారం తన సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా తనిఖీ చేశారు.బస్టాండ్ ప్రాంగణమంతా పర్యటించిన ఆయన.. నేరుగా ప్రయాణికుల వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు. ప్రయాణ సమయాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, బస్టాండ్‌లో మౌలిక వసతుల లభ్యతపై ఆరా తీసి, ప్రయాణికుల నుంచి నేరుగా సూచనలు, సలహాలు స్వీకరించారు.ఈ తనిఖీల్లో భాగంగా నాయుడుపేట బస్టాండ్‌లోని పలు ప్రధాన సమస్యలను ప్రయాణికులు ఈడీ రాఘవ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని సగానికి పైగా కార్గో సర్వీస్ సరుకులతో ఆక్రమించేయడం వల్ల ప్రయాణికులు కూర్చోవడానికి, నడవడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందని నిలదీశారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో పురుషులు మూత్రవిసర్జన చేయడానికి సరైన వసతి లేదని, అందువల్ల కొంత స్థలాన్ని కేటాయించి అత్యవసరంగా యూరినల్స్ నిర్మించాలని కోరారు. ప్రయాణికుల విజ్ఞప్తులపై ఆయన అత్యంత సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కడప జోన్ పరిధిలోని మొత్తం 51 బస్టాండులను తాము నిరంతరం పరిశీలిస్తున్నామని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యమన్నారు. "ప్రతి బస్టాండ్ నందు టాయిలెట్స్, ప్రయాణికులు కూర్చునే కుర్చీలు, చల్లని తాగునీటి వసతులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. నాయుడుపేట బస్టాండ్‌లో కార్గో సర్వీసుల వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోందని, అలాగే పురుషుల మూత్ర విసర్జన స్థలం సమస్య మా దృష్టికి వచ్చింది. మేము దీనిపై వెంటనే స్పందించి, స్థానిక అధికారులను పిలిచి వీలైనంత త్వరగా ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని అక్కడికక్కడే కఠిన ఆదేశాలు జారీ చేశాం" అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ సిబ్బంది, స్థానిక డిపో అధికారులు, బస్టాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన నక్కల కాలవను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి: సిపిఐ

### మించల శివకుమార్ డిమాండ్



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాలెం బుగ్గ పరిసర ప్రాంతంలో ఉన్న నక్కల కాలవకు చెందిన సుమారు 10 ఎకరాల ప్రభుత్వ మిగులు భూమి కబ్జాకు గురైందని, ఆ భూములను అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని సిపిఐ నాయకులు మించల శివకుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంట కాలువలు, వాగులు, ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున కబ్జాలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయ కూలీలపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను కొందరు విచ్చలవిడిగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నక్కల కాలవ పరిధిలో సుమారు పది ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి మిగిలి ఉందని, ఆ భూమిని స్వాధీనం చేసుకుని స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలను సమీకరించి సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మించల శివకుమార్ హెచ్చరించారు

## పబ్లిక్ కొళాయిలు కొనసాగించాలి: సీపీఎం




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో పేదల మంచినీటి అవసరాలు తీరుస్తున్న పబ్లిక్ కొళాయిలను కొనసాగించాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంధం మణి మాట్లాడుతూ, పేదల పట్ల మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమన్నారు. ఇటీవల పన్నుల వసూళ్ల పేరిట పేదల నివాస ప్రాంతాలకు మంచినీటి సరఫరాను నిలిపివేసిన కమిషనర్, ఇప్పుడు నీటి వృథా పేరుతో పబ్లిక్ కొళాయిలను తొలగించడం సమంజసం కాదన్నారు.పట్టణంలోని సుమారు 20 శాతం మంది ప్రజలు పబ్లిక్ కొళాయిల ద్వారానే తమ నిత్యావసరాల కోసం నీటిని వినియోగిస్తున్నారని గుర్తు చేశారు. అందువల్ల వెంటనే పబ్లిక్ కొళాయిలను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గురునాధం, రమణయ్య, ఈశ్వరయ్య, కుమార్, రాజా, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల పసుపు పండుగ -- మహానాడు




స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, నవరస నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి సంవత్సరం మహానాడు వేడుకలను ఘనంగా నిర్వహించడం తెలుగు ప్రజల ఆనవాయితీగా కొనసాగుతోంది. సంప్రదాయాన్ని భావితరాల భవిష్యత్తు కోసం దూరదృష్టితో ముందుకు తీసుకెళ్తున్న ప్రజానాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల అభిమానాన్ని సంపాదించిన నారా లోకేష్ సారథ్యంలో, సమూహ కేంద్రాలలో అంతర్జాల విధానంలో మహానాడు నిర్వహించడం ప్రపంచ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల సమన్వయకర్త శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి సహకారంతో, మండల పార్టీ అధ్యక్షులు మరియు సమూహ కేంద్రాల నాయకుల ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం, కేవీబీ పురం మండలాల్లో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన మహానాడుకు ప్రతి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నారా -- నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలుగు దేశం అన్నదమ్ములను, పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆయన కోరారు.

## నెల్లూరు మోహన్ రెడ్డి చేతుల మీదుగా పల్లమాల వెంకట రత్నమ్మ కు కుట్టు మిషన్ పంపిణీ



కోట స్వర్ణసాగరం మే 26

కోట మండలం కోటలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాల వారికి వారి జీవనా దారం నిమిత్తం కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు.అందులో భాగంగా నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామానికి చెందిన పల్లమాల వెంకట రత్నమ్మ భర్త పరిపూర్ణ అనే నిరుపేద మహిళకు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రోటరీ క్లబ్ సభ్యులు నెల్లూరు మోహన్ రెడ్డి చేతుల మీదుగా 20వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ నిరుపేదలకు ఎంతగానో అండగా నిలుస్తుందని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు ఎన్నో సేవా కార్యక్రమం తో ముందుకు వస్తుందని అన్నారు. తమకు కుట్టు మిషన్ ను అందించిన రోటరీ క్లబ్ కు అందుకు సహకరించిన నెల్లూరు మోహన్ రెడ్డికి పల్లమాల వెంకటరత్నమ్మ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మనుబోలులో సెన్సస్ ప్రక్రియపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన





మనుబోలు, స్వర్ణసాగరం:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మనుబోలు మండలంలో చేపట్టిన సెన్సస్ (జనగణన) ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సెన్సస్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా పంచాయతీ అధికారిణి డి. వసుమతి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా, సెన్సస్ ప్రక్రియకు సంబంధించి తాళం వేసి ఉన్న ఇళ్లను ఖాళీగా ఉన్న గృహాల వివరాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా, ప్రతి ఇంటి వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మనుబోలు మండల తహశీల్దార్ ఉ సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ ఈ. రమాదేవి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అడిషనల్ సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ కె. జలజాక్షి పాల్గొన్నారు. వీరితో పాటు సెన్సస్ పర్యవేక్షకులు ఎన్యూమరేటర్లు కూడా ఈ తనిఖీల్లో పాల్గొని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సెన్సస్ ప్రక్రియ పారదర్శకంగా, వంద శాతం ఖచ్చితత్వంతో పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ ప్రకీయలో వారితోపాటు డిప్యూటీ ఎంపీడీఓ జి.శ్రీనివాసరావు, సచివాలయ డిప్యూటీ కె. గరుడయ్య ,పంచాయతీ సెక్రెటరీలు ఎన్. శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ గా బాధ్యతలు చేపట్టిన పనబాక భూలక్ష్మి



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పనబాక భూలక్ష్మి మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆమె చంద్రగిరి ఎమ్మెల్యే నానిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నానికి పనబాక భూలక్ష్మి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.

## మీ ప్రాంతం విద్యుత్ సహాయక లైన్ మాన్ నెంబర్స్ విద్యుత్ సమస్య ఉంటే ఫోన్ చేయండి

### నాయుడుపేట విద్యుత్ శాఖ ఏ.ఈ శివశంకర్



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్ విద్యుత్ శాఖ ఏఈ శివ కుమార్ విద్యుత్ వినియోగదారులను ఉద్దేశించి ఓ ప్రకటన చేస్తూ నాయుడుపేట పట్టణంలో వేసవి సమయంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువ ఉన్నందున విద్యుత్ సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించుటకు నాయుడుపేట పట్టణ ఫీజ్ ఆఫ్ కాల్ నెంబర్ 9494300282 మరియు మీ ప్రాంత విద్యుత్ సిబ్బంది వివరములు మరియు వారి ఫోన్ నెంబర్లు ప్రజలకు తెలియజేసే విధంగా తెలియజేశారు...

సంధాని బాషా:– లైన్ మెన్ :

9154786008

,బజార్ స్ట్రీట్,ఆరుముగంనగర్,రామకృష్ణాపురం,ఆర్టీసీ బస్టాండ్,రైల్వే స్టేషన్,అంకమ్మ గుడి స్ట్రీట్

కృష్ణ.లైన్ మెన్ :–70138 38866,

రాజగోపాలపురం,

గిండివారితోట,

శివకృష్ణ:–అసిస్టెంట్ లైన్ మెన్ : 91547 86013,పిచ్చిరెడ్డితోపు,ఎస్‌బిఐకాలనీ,బిఎంఆర్ నగర్,బాలాజీ గ్రీన్ సిటీ,ఎన్ ఎస్ ఆర్ కాలనీ,అగ్రహార పేట,హరిజన వాడ,అరుంధతి వాడ,

చంద్ర రాజు:–లైన్ మెన్:– 9154786012:

లక్ష్మణ్ నగర్,మంగపతినాయుడునగర్,కుమ్మరి స్ట్రీట్,భారత్ నగర్,సంజీవి గాంధీనగర్,

(పాత ఎంఆర్ఓ ఆఫీస్)పోస్ట్ ఆఫీస్ స్ట్రీట్,సప్తగిరి కట్ట,

వంశీ:– జూనియర్ లైన్ మెన్ .91548 20397:శ్రీరామ్ నగర్,మునిరత్నంనగర్,బ్రాహ్మణ స్ట్రీట్,

ఆదిల్.జూనియర్ లైన్ మెన్.:– 91548 20408,కోలాఫామ్ మూగాంబిక స్ట్రీట్,

మార్కెట్ స్ట్రీట్,బూపయ్య కాలనీ, ఆకుతోట స్ట్రీట్,

రామయ్య..జూనియర్ లైన్ మెన్:– 9154820400,అగ్రహారపేట,అమర గార్డెన్,స్వామి రైస్ మిల్,గరిడి వీధి,

సుధీర్ జూనియర్ లైన్ మెన్:–91548 20404,బిడి కాలనీ,గిరిజన కాలనీ, ఎల్.ఏ.సాగరం,లోతువాని గుంట,చంద్రమౌళి నగర్,

గోపి.జూనియర్ లైన్ మెన్:– 91548 20405,పిచ్చిరెడ్డి తోపు,బాలాజీ గార్డెన్,టీచర్స్ కాలనీ,జైహింద్ కాలనీ,

గురవయ్య..జూనియర్ లైన్ మెన్:– 91548 20406,

పొగ గొట్టం,

బేరిపేట,రజకల కాలనీ,ముస్లిం స్ట్రీట్,

ఓల్డ్ శివాలయం స్ట్రీట్,

నాయుడుపేట విద్యుత్ వినియోగదారులు మీ ప్రాంత సమస్యలపై పై నెంబర్ లకు ఫోన్ చేసి పరిష్కరించుకోగలరనీ నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ శివశంకర్ తెలియజేశారు..

# జాతీయ సదస్సులో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ...

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికైన 10 మంది ప్రతినిధుల్లో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఎంపికయ్యారు..న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్న (బ్లూడింగ్ విక్సిట్ భారత్ ఏ2047) జాతీయ సదస్సులో ఎమ్మెల్యే విజయ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులతో సులూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ సమావేశమై ఆరోగ్యం,విద్యా రంగాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ భారత నిర్మాణ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలను వారితో ఎమ్మెల్యే విజయశ్రీ పంచుకున్నారు.....అదేవిధంగా దేశ అభివృద్ధి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి చర్చల్లో పాల్గొనడం గర్వకారణమని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఈ సందర్భంగా తెలియజేశారు...భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువ నాయకత్వం,సమర్థ పాలన, నాణ్యమైన విద్య మరియు మెరుగైన వైద్య సేవలు కీలకమని ఎమ్మెల్యే విజయశ్రీ పేర్కొన్నారు.




# మీ ప్రాంతం విద్యుత్ సహాయక లైన్ మాన్ నెంబర్స్ విద్యుత్ సమస్య ఉంటే ఫోన్ చేయండి.

## నాయుడుపేట విద్యుత్ శాఖ ఏ.ఈ శివ శంకర్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్ విద్యుత్ శాఖ ఏఈ శివ శంకర్ విద్యుత్ వినియోగదారులను ఉద్దేశించి ఓ ప్రకటన చేస్తూ నాయుడుపేట పట్టణంలో వేసవి సమయంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువ ఉన్నందున విద్యుత్ సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించుటకు నాయుడుపేట పట్టణ ఫీజ్ ఆఫ్ కాల్ నెంబర్ 9494300282 మరియు మీ ప్రాంత విద్యుత్ సిబ్బంది వివరములు మరియు వారి ఫోన్ నెంబర్లు ప్రజలకు తెలియజేసే విధంగా తెలియజేశారు...

సంధాని బాషా:– లైన్ మెన్ :
9154786008
,బజార్ స్ట్రీట్,ఆరుముగంనగర్,రామకృష్ణాపురం,ఆర్టీసీ బస్టాండ్,రైల్వే స్టేషన్,అంకమ్మ గుడి స్ట్రీట్
కృష్ణ.లైన్ మెన్ :–70138 38866,
రాజగోపాలపురం,
గిండివారితోట,
శివకృష్ణ:–అసిస్టెంట్ లైన్ మెన్ : 91547 86013,పిచ్చిరెడ్డితోపు,ఎస్బిఐకాలనీ,బిఎంఆర్ నగర్,బాలాజీ గ్రీన్ సిటీ,ఎన్ ఎస్ ఆర్ కాలనీ,అగ్రహార పేట,హరిజన వాడ,అరుంధతి వాడ,
చంద్ర రాజు:–లైన్ మెన్:– 9154786012:
లక్ష్మణ్ నగర్,మంగపతినాయుడునగర్,కుమ్మరి స్ట్రీట్,భారత్ నగర్,సంజీవి గాంధీనగర్,
(పాత ఎంఆర్ఓ ఆఫీస్)పోస్ట్ ఆఫీస్ స్ట్రీట్,సప్తగిరి కట్ట,
వంశీ:– జూనియర్ లైన్ మెన్ .91548 20397:శ్రీరామ్ నగర్,మునిరత్నంనగర్,బ్రాహ్మణ స్ట్రీట్,
ఆదిల్.జూనియర్ లైన్ మెన్.:– 91548 20408,కోలాఫామ్ మూగాంబిక స్ట్రీట్,
మార్కెట్ స్ట్రీట్,బూపయ్య కాలనీ, ఆకుతోట స్ట్రీట్,
రామయ్య..జూనియర్ లైన్ మెన్:– 9154820400,అగ్రహారపేట,అమర గార్డెన్,స్వామి రైస్ మిల్,గరిడి వీధి,
సుధీర్ జూనియర్ లైన్ మెన్:–91548 20404,బిడి కాలనీ,గిరిజన కాలనీ, ఎల్.ఏ.సాగరం,లోతువాని గుంట,చంద్రమౌళి నగర్,
గోపి.జూనియర్ లైన్ మెన్:– 91548 20405,పిచ్చిరెడ్డి తోపు,బాలాజీ గార్డెన్,టీచర్స్ కాలనీ,జైహింద్ కాలనీ,
గురవయ్య..జూనియర్ లైన్ మెన్:– 91548 20406,
పొగ గొట్టం,
బేరిపేట,రజకల కాలనీ,ముస్లిం స్ట్రీట్,
ఓల్డ్ శివాలయం స్ట్రీట్,


నాయుడుపేట విద్యుత్ వినియోగదారులు మీ ప్రాంత సమస్యలపై పై నెంబర్ లకు ఫోన్ చేసి పరిష్కరించుకోగలరనీ నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ శివ శంకర్ తెలియజేశారు..





# వజ్రాలపురం బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే





బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 26

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండల పరిధిలోని బొమ్మయిపల్లి పంచాయతీ అరగొండ రోడ్డు కొండపై వెలసిన శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ 27వ గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ధరిని ప్రసాద్ లు వజ్రాలపురం బోయకొండ గంగమ్మకు కాణిపాకం నుండి తెచ్చిన పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు వీరికి ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప,గోపి,పురుషోత్తం, ఉష,అట్లూరి వేణుగోపాల్, ఆధ్వర్యంలో స్వాగతం పలికి బోయకొండ గంగమ్మ ప్రసాదాలు అందించారు. మండలంలోని మహిళలు శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ను దర్శించుకుని ఆలయ ధర్మకర్తలు అందించిన పసుపు కుంకాలు అందుకు న్నారు భక్తులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. రాత్రి పాల్ రాజ్ డాన్స్ ఆర్కే స్టార్ తో మేలతాళాలతో అమ్మవారిని బొంబాయి పల్లి, కురపల్లి, తిమ్మాజి పల్లి, మాధవ నగర్, బంగారుపాలెం, తగ్గువా రిపల్లి, కొత్తపల్లి, కరిడివారిపల్లి గ్రామా లలో ని భక్తులకు వజ్రా లపు రం బోయకొండ గంగమ్మ దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు దంపతులు,శివలింగయ్య,బుసా నాగరాజు గౌడ్, జనార్దన్ గౌడ్,రాధకృష్ణ,నీరజాక్షులు,అట్లూరి ఎల్లప్ప,తులసి శంకర య్య, రామ్మూర్తి నాయుడు, రాజేంద్ర నాయుడు, వేణుగో పా ల్ నాయుడు,మురళి,బుజ్జి,బాష్యంనరేష్‌గ్రామస్తులు పాల్గొన్నారు




# కోట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కుట్టు మిషన్లు పంపిణీ



కోట స్వర్ణసాగరం మే 26

కోట మండలం కోటలో మంగళవారం రోటరీ క్లబ్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ముగ్గురు నిరుపేద కుటుంబాల వారికి 60 వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కోట మండల పరిధిలోని కొత్తపాళెం గ్రామానికి చెందిన పల్లమాల వెంకటరత్నమ్మ,వంజీవక గ్రామానికి చెందిన సుబ్బమ్మ,వెంకన్నపాళెం గ్రామానికి చెందిన నాగేశ్వరి లకు వారి పేదరికం ని దృష్టిలో పెట్టుకొని వారి జీవనానికి ఆధారంగా ఉండే సుమారు 60 వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్లు రోటరీ క్లబ్ సంస్థ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇప్పటికే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని, రాబోవు రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలతో రోటరీ క్లబ్ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ జలీల్ అహ్మద్, సెక్రటరీ సుబ్రమణ్యం,సభ్యులు జమ్మి ప్రసాద్ నెల్లూరు మోహన్ రెడ్డి,మధు యాదవ్,పసుపులేటి కిషోర్,వంశీకృష్ణ,పోలిశెట్టి రవివర్మ,షేక్ షంషుద్దీన్,అద్దాల శివకుమార్,అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంస్టాగ్రామ్ స్టార్ పండు (పల్లిపాటి భావన) జన్మదిన వేడుకలు.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26..

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఎన్ఎస్ఆర్ కాలనీ లో నిర్వహిస్తున్న ఇంస్టాగ్రామ్ స్టార్ పండు పల్లిపాటి భావన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ జన్మదినం వేడుకలు పండు అభిమానులు మరియు వారి కుటుంబ సభ్యులు మరియు వారి స్నేహితులు పాల్గొని పల్లిపాటి భావన కు (పండు) జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అదేవిధంగా పండు అభిమానుల ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో నివసిస్తున్న అనాధలకు మరియు రోడ్డు మీద ఉన్న వారి కీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమాలను నిర్వహించిన నా అభిమానులకు మరియు మా కుటుంబ సభ్యులకు మరియు నా స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పిడుగుపాటుకు యువకుడు దుర్మరణం



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

నాయుడుపేట మండలంలోని జువ్వలపాలెం పంచాయతీ కారుమంచి వారి కండ్రిగ గ్రామ పంట పొలాల్లో మంగళవారం సాయంత్రం అకాల వర్షం కారణంగా పిడుగు పడడంతో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కారుమంచివారి కండ్రిగ గ్రామ పొలాల్లో యువకులు క్రికెట్ ఆడుతుండగా పిడుగు పడింది. దీనితో క్రికెట్ ఆడుతున్న కారుమంచివారి కండ్రిగ గ్రామానికి చెందిన తొప్పాని రవికుమార్ తనయుడు యశ్వంత్ (22 ) అపస్మారక స్థితిలో చేరుకున్నాడు.వెంటనే అతనిని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు.మృతి చెందిన యశ్వంత్ మెకానికల్ డిప్లమా పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ క్రికెట్ ఆడుతుండగా పిడుగుపాటు రూపంలో మృత్యువు కబళించింది. విగతజీవిగా ఉన్న యశ్వంతను చూసిన అతని తల్లిదండ్రులు రోదించడంతో పలువురు కంటతడి పెట్టుకున్నారు.యశ్వంత్ మరణించడంతో కారుమంచి వారి కండ్రిక గ్రామం మూగబోయింది.చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో అతని తల్లిదండ్రులు ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు.కాగా అదే సమయంలో పట్టణంలోని ఎల్ ఏ సాగరం ప్రభుత్వ పాఠశాల పక్కన కొబ్బరి చెట్టుపై పిడుగు పడంతో కొబ్బరి చెట్టు దగ్ధమైంది.

# రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ చెందేటి సుజాతకు ఘన సన్మానం

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ చెందేటి సుజాతను తిరుపతి పార్లమెంట్ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బల్లి మధు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం హైదరాబాద్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య చెందేటి సుజాతను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మంగళవారం నాయుడుపేట పట్టణంలోని చెందేటి సుజాత కార్యాలయంలో ఆమెను పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.తొలుత మాల మహానాడు తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బల్లి మధు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెందేటి సుజాతకు శాలవా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.అలాగే బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షురాలు జె. రేవతి, ఉపాధ్యక్షురాలు కె.సుజాత, స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీను, సభ్యులు పి లక్ష్మి,కె చందు, పి.రూప, ఎ శాంతి ప్రియ తదితరులు చెందేటి సుజాతకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెందేటి సుజాత మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వైభవంగా గంగమ్మ జాతర



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 26.

మండలంలోని పెళ్లకూరు, చెంబేడు గ్రామాల్లో స్థానికులు మంగళవారం గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి, ఆలయ ప్రాంగణమంతా చదువు పందిళ్లు వేశారు. గ్రామ దేవతలకు ఆయా గ్రామాల ప్రజలు కుంకుమార్చన పూజలు చేసి పొంగళ్ళు పెట్టారు. మంగళ వాయిద్యములు, మేళ తాళాలు నడుమ కుమ్మ్మ బూరలు ఊదుతూ గంగ పెట్టిన ఊరేగిస్తూ వీరా జాటీలను వేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ దేవాలయంను అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో, పూలమాలతో అందంగా అలంకరించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు, విశేషమైన అర్చనలు చేసి అమ్మవారి కృపా కటాక్షములు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ దే

తప్పుడు సర్వేలు ప్రజలు నమ్మరు

మాజీ వార్డ్ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్



స్వర్ణ సాగరం డోర్నకల్ మే 26

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, మరోసారి ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ భారీ మెజారిటీతో గెలుపొందుతారని మాజీ వార్డ్ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు ఫేక్ సర్వేలతో డోర్నకల్ లో కాంగ్రెస్ ఓడిపోతుందని చేస్తున్న తప్పుడు ప్రచారం పై వారు ఘాటుగా స్పందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో డోర్నకల్ లో ఎంత అభివృద్ధి జరిగిందన్నారు..పూటకో పార్టీ మారుతూ ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు.

# నేడే.... మహానాడు



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 26.

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా జరుపుకునే తెలుగువారి పసుపు పండుగ మహానాడును ఈనెల27, 28 తేదీలలో మండల కేంద్రమైన పెళ్ళకూరులో జరుపుకోవాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని పార్టీ మండల అధ్యక్షుడు సంచు కృష్ణయ్య వెల్లడించారు. పార్టీ అధిష్టానానుసారం బుధవారం, గురువారం మహానాడు పండుగను పెళ్లకూరులోని చాగణం లలితమ్మ -భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ నందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కాబట్టి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ మెంబర్లు పసుపు పండగ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అందువల్ల పెళ్లకూరు వద్ద గల అండర్ బైపాస్ బ్రిడ్జి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి జై తెలుగుదేశం నినాదాలతో చాగణంలలితమ్మ ట్రస్ట్ వరకు చేరుకుని మహానాడును ప్రారంభించాలని విన్నవించారు. అదేవిధంగా మహానాడుకు విచ్చేసి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకుని పసుపు చొక్కాను, కండువును ధరించి రావాలని కోరారు. ఈ క్రమంలోనే పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, చైతన్య కృష్ణారెడ్డి, మునిష్, సందీప్ తేజ తదితరులు మహానాడు ఏర్పాట్లను పూర్తి చేసినట్టు వెల్లడించారు.

# కనుమర్లపూడి సురేష్ గుప్తా కు ఘన సన్మానం.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 26.



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనమర్లపూడి సురేష్ గుప్తాను సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం కనుమర్లపూడి సురేష్ గుప్తా పట్టణంలోని కామిరెడ్డి రాజారెడ్డి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా కామిరెడ్డి రాజారెడ్డి కనమర్లపూడి సురేష్ గుప్తాకు శాలవా కప్పి,ఘనంగా సన్మానించారు.ఈ ఈకార్యక్రమం లో జి.బి. బీడీ పరిశ్రమ అధినేత పెసల రమేష్ బాబు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా గురు సంక్రమణ పరిహార హోమ పూజలు,

శ్రీ గురు బృహస్పతి దర్శనంతో భక్తుల పరవశం

ప్రపంచ శాంతి కోసం సుదర్శన హోమాలు నిర్వహణ,



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి పట్టణంలోని తేరు వీధిలో మంగళవారం గురు సంక్రమణ పరిహార హోమ పూజలను శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బృహస్పతి మిధున రాశి నుంచి కర్కట రాశిలోకి ప్రవేశించిన సందర్భంగా ఈ ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత గణపతి పూజ నిర్వహించి కలశ స్థాపన చేశారు. అనంతరం హోమగుండం వెలిగించి లక్ష్మీ గణపతి హోమం, గురు సంక్రమణ పరిహార హోమం తదితర పూజలు నిర్వహించారు.హోమ పూజల సమయంలో శ్రీ గురు బృహస్పతి ప్రతిమకు వివిధ సుగంధ ద్రవ్యాలతో సర్వాభిషేకాలు నిర్వహించారు. అనంతరం కలశ జలంతో అభిషేకించి స్వామివారి ప్రతిమను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితుల వేదమంత్రాల నడుమ పూజలు వైభవంగా కొనసాగాయి.ఇక పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గి ప్రపంచంలో శాంతి నెలకొలాలని, అఖండ భారత దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ సుదర్శన హోమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గురు బృహస్పతి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు జయసుధతో పాటు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బస్ డిపోను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎక్సక్యూటివ్ డైరెక్టర్-టి.పి రాఘవకుమార్





స్వర్ణసాగరం వాకాడు

మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపోను ఎక్సక్యూటివ్ డైరెక్టర్ టి. పి రాఘవకుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈతనిఖీ లో భాగంగా డిపోలోని పరిసరప్రాంతాలను,సర్వీస్ కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం డిపో మేనేజమెంట్ కి ఉద్యోగస్తులకు మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేయ్యాలని సూచనలు చేసారు. అనంతరం విధి నిర్వహణలో ప్రయాణికుల పట్ల మన్నలను పొందిన ఉత్తమ ఉద్యోగస్థులకి ఎక్సక్యూటివ్ డైరెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎక్సక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకాన్ని విజయవ ంతంచేసామని ఆర్టీసీ యాజమాన్యం, కార్మికులు ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా వ్యవహారించాలని, ప్రయాణికులకి అనుగుణంగా వారు నిర్దేశించిన స్థలాల్లో నిలుపుదల అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. నూతన జిల్లాల పునరవిభజనలో భాగంగా కోట బస్టాండ్ ని గూడూరు డిపోలో విలీనం చేశారని,వాకాడు డిపోని తీసేయ్యడం జరగదని, డిపోని అభివృద్ధి పదంలో చేయబోతున్నామని త్వరలో ఈ -బస్సు సేవలు వస్తున్న నేపథ్యంలో ఛార్జింగ్ షల్టర్లని కూడా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో అయన వెంట తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ కుమార్, డిప్యూటీ సీ.ఎం.ఈ బాలాజీ, డిప్యూటీ సి.టి.ఎం విశ్వనాథ్ పాల్గొన్నారు.

# చిటత్తూరులో విషాదం.. అంగన్వాడీ టీచర్ సిద్ధమ్మ కన్నుమూత,

సేవాభావంతో అందరి మన్ననలు పొందిన ఉపాధ్యాయురాలు

రాజకీయ, ఐసీడీఎస్ వర్గాల ఘన నివాళి,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

చిటత్తూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రాపూరు సిద్ధమ్మ మంగళవారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.సిద్ధమ్మ గ్రామంలో అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, ఎప్పుడూ చిరునవ్వుతో పలకరిస్తూ మంచి మనసున్న ఉపాధ్యాయురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. అంగన్వాడీ టీచర్గా పిల్లల అభివృద్ధికి కృషి చేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందారు.

ఆమె మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషిత రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తొట్టంబేడు మండలం ఐసీడీఎస్ సీడీపీవో, సూపర్వైజర్లు, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో హాజరై సిద్ధమ్మకు కన్నీటి నివాళులు అర్పించారు. ఆమె సేవలను స్మరించుకుంటూ నివాళి ఘటించారు.

# మినీ మహానాడు కు బారి ఏర్పాట్లు

మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

కార్యక్రమం పరిశీలాకులుగా లక్ష్మి నియామకం



స్వర్ణసాగరం వాకాడు

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు డీజిల్,పెట్రోల్ వాడకాలను తగ్గించే క్రమంలో నెల్లూరు నగరంలో నిర్వహించవలసిన మహానాడు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నియోజకవర్గ క్లస్టర్లు మినీ మహానాడు కార్యక్రమం వర్చువల్ గా నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్న ఆయన సూచనల మేరకు మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు కేంద్రంలోని షాదీ మంజిల్ కళ్యాణ మండపం నందు మినీ మహానాడు కార్యక్రమం కొరకు భారీ ఏర్పాట్లు నిర్వహించారు ఈ కార్యక్రమం పై పరిశీలకులుగా లక్ష్మి నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజులపాటు జరగబోయే మినీ మహానాడు కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దోసకాయ కృష్ణమూర్తి, సీనియర్ టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, పంట్రంగం అరుణ్ కళ్యాణ్, బుజిగేంద్ర, గంగాధర్ రెడ్డి, ధనుంజయ్, ద్వారకానాథ్ రెడ్డి, మామిడి గోవిందయ్య, కొప్పల్ సురేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.